కారుతో ఢీకొట్టిన ఒకరిపై కేసు

ఖిలావరంగల్, నవంబర్ 13: ప్రమాదానికి కారణమైన ఒకరిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు మిల్స్‌కాలనీ సీఐ జూపల్లి వెంకటరత్నం తెలిపారు. శివనగర్‌కు చెందిన తాటికాయల రేణుక(45) తన సోదరుడితో కలిసి బైక్‌పై వెళ్తుండగా గవిచర్ల క్రాస్‌రోడ్ వద్ద వెనుక నుంచి కారు ఢీకొట్టి పారిపోయాడు. ఆమె ఎంజీఎం దవాఖానకు తరలించారు.

రేపు జ్వాలాతోర్న మహోత్సవం

పోచమ్మమైదాన్, నవంబర్ 13: వరంగల్ దేశాయిపేట రోడ్డులోని టీచర్స్‌కాలనీ, గణేశ్‌నగర్‌లోని ఆది మహాలక్ష్మి గోదా సమేత వేంకటేశ్వరస్వామి, సువర్చన సమేత హనుమాత్, భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి ఆలయంలో ఈ నెల 15న జ్వాలాతోర్న మహోత్సవం నిర్వహించనున్నారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు జరగనున్న కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ నిర్వాహకులు కోరారు.

ఆటో టైర్లు అపహరణ

గీసుగొండ, నవంబర్ 13: ఎలుకుర్తికి చెందిన గంగాధరి అశోక్ ఈ నెల 7న తన ప్యాసింజర్ ఆటోను ఇంటి ఆవరణలో పార్కు చేయగా, తెల్లవారుజామున మూడు టైర్లను దుండగులు ఎత్తుకెళ్లారు. ఈ మేరకు బాధితుడు బుధవారం ఫిర్యాదు చేసినట్లు సీఐ మహేందర్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

అవిశ్వాస తీర్మానం కోసం ఫిర్యాదు

పర్వతగిరి, నవంబర్ 13: చౌటపెల్లి పీఏసీఎస్‌లో రూ. 50 లక్షల నుంచి 60 లక్షల వరకు దుర్వినియోగమైనట్లు పీఏసీఎస్ డైరెక్టర్లు పుల్లూరి భిక్షపతి, సూరినేని సుధీర్‌రావు, వల్లందాసు రంగయ్య, మామిండ్ల అశోక్, చాంప్ల, దామెర ఆగయ్య, అమృతరావు, శ్రీనివాస్‌రావు ఆరోపించారు. బుధవారం చింతనెక్కొండలో వారు మాట్లాడుతూ అవిశ్వాస తీర్మానం కోసం డీసీసీబీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ నెల 20న చైర్మన్, వైస్ చైర్మన్లపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్నట్లు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-326503

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నర్సంపేటరూరల్/ఖిలావరంగల్/పర్వతగిరి, నవంబర్ 13: అంతర్జాతీయ కరాటే పోటీల్లో లక్నేపల్లిలోని బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్థానిక పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ నెల 7 నుంచి 10వ తేదీ వరకు గోవాలో జరిగిన 24వ అంతర్జాతీయ కరాటే పోటీల్లో తమ స్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు పాల్గొని నాలుగు బంగారు, రెండు వెండి, ఒక కాంస్య పతకం సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాత్విక్, ఈశ్వర, హేమంత్, లక్ష్మీప్రసాద్, రాంచరణ్‌ను అభినందించారు. అలాగే, ఖిలావరంగల్‌కు చెందిన గోగికారి శ్రీవిశాల్ స్పారింగ్, కటాస్‌లో రెండు బంగారం పతకాలు, కాసుల వర్షిత్ వెండి, కాంస్యం పతకాలు సొంతం చేసుకున్నారు. వీరిని 38వ డివిజన్ కార్పొరేటర్ బైరబోయిన ఉమ, మాజీ కార్పొరేటర్ బైరబోయిన దామోదర్‌యాదవ్ అభినందించారు. అంతేకాకుండా పర్వతగిరి మండలంలోని ఆర్డీఎఫ్ రోళ్లకల్ హైస్కూల్ విద్యార్థులు ఏ అభినయ్, జే వివేక్ బంగారు, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు హెచ్ఎం బాషబోయిన రాములు తెలిపారు. ఈ సందర్భంగా వారిని కరాటే మాస్టర్ రమేశ్, పీఈటీ సురేశ్, సునీల్, అసిస్టెంట్ హెచ్ఎం ఈ రమేశ్, పీఎస్ ఇన్‌చార్జి జే బాలరాజు, అధ్యాపకులు అభినందించారు.

బాలకృష్ణకు మద్దతు తెలుపుతున్న నాయీబ్రాహ్మణులు

'నాయీ బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరిస్తా'

కాశీబుగ్గ, నవంబర్ 13: వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని నాయీబ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్ష అభ్యర్థి మామిడాల బాలకృష్ణ అన్నారు. సంఘం ఎన్నికల్లో భాగంగా బుధవారం అధ్యక్ష పదవికి బాలకృష్ణ పెద్ద సంఖ్యలో మద్దతుదారులతో కలిసి కాశీబుగ్గలోని కార్యాలయంలో నామినేషన్ వేశారు.

రేషన్ బియ్యం నిల్వ చేశాడని కేసు

పోలీసులపై సీపీకి ఫిర్యాదు చేసిన బాధితుడు

నెక్కొండ, నవంబర్ 13: తన తండ్రి, తమ్ముడికి అన్నపూర్ణ రేషన్ కార్డుల ద్వారా వచ్చిన పీడీఎస్ బియ్యాన్ని తండ్రి ఇంట్లో భద్రపరుచుకుంటే.. వేరే ఇంట్లో నివాసముంటున్న తనపై టాస్క్‌ఫోర్స్, నెక్కొండ పోలీసులు అక్రమంగా కేసు బనాయించారని మండలంలోని ధర్మతండాకు చెందిన బాదావత్ రవి వాపోయాడు. ఈ మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్‌కు బుధవారం ఫిర్యాదు చేశాడు. ధర్మతండాకు చెందిన తన తండ్రి బాదావత్ పంతులు, తమ్ముడు రమేశ్‌కు అన్నపూర్ణ రేషన్ కార్డుల ద్వారా నెలకు 30 కిలోల చొప్పున ఇద్దరి 60 కిలోల బియ్యం వస్తున్నాయి. వాటిని తండ్రి ఇంట్లో భద్రపరుచుకున్నారు. రవి వేరే ఇంట్లో ఉంటున్నాడు. కానీ, అక్రమంగా ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని నిల్వ చేసినట్లు టాస్క్‌ఫోర్స్, నెక్కొండ పోలీసులు రవిపై కేసు బనాయించారు. రేషన్ బియ్యంతో తనకు ఎలాంటి సంబంధం లేదని, విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాధితుడు రవి సీపీని కోరాడు.

స్మార్ట్ రోడ్డు.. చెత్త వాహనాలకు అడ్డా

వరంగల్, నవంబర్ 13 : కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన స్మార్ట్‌రోడ్డు చెత్త వాహనాలకు అడ్డాగా మారింది. నగరాన్ని స్మార్ట్‌గా ఉంచాలన్న లక్ష్యంతో చేపట్టిన స్మార్ట్‌రోడ్డుపై నెలల తరబడి చెత్త వాహనాలు పార్కింగ్ చేసి ఉన్నాయి. ఇది గ్రేటర్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం ఆవరణలోని స్మార్ట్‌రోడ్డు పరిస్థితి. కార్పొరేషన్ కార్యాలయం ముందు నుంచి భద్రకాళి రోడ్డును కలుపుతూ నిర్మించిన స్మార్ట్‌రోడ్డు -4 పై ఇరుపక్కలా చెత్త వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. ప్రతి రోజు కమిషనర్, మేయర్ అదే రోడ్డుపై కార్యాలయానికి వస్తున్నా వాటిని పట్టించుకోక పోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

స్మార్ట్‌రోడ్డుపై ఉన్న చెత్త వాహనాలు

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి : కమిషనర్

వరంగల్, నవంబర్ 13: అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని, లేదంటే బిల్లుల్లో కోత విధిస్తామని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బుధవారం ఆమె 57వ డివిజన్‌లోని పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎంబీ రికార్డుల ప్రకారం బిల్లుల చెల్లిస్తామన్నారు. ఆమె వెంట ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, ఇన్‌చార్జి ఈఈ సంతోష్‌బాబు ఉన్నారు.

టీటీడీ ఆధ్వర్యంలో కైశిక ద్వాదశి వ్రతాలు

పోచమ్మమైదాన్, నవంబర్ 13: తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా టీటీడీ కైశిక ద్వాదశి వ్రతాలు నిర్వహించనున్నట్లు కార్యక్రమ నిర్వాహకుడు రామిరెడ్డి కృష్ణమూర్తి తెలిపారు. బుధవారం వరంగల్ లేబర్‌కాలనీలో రమణయ్య ఆధ్వర్యంలో జరిగిన కైశిక ద్వాదశి కార్యక్రమంలో విత్తల్ అయ్యల్, నాయకులు తాళ్లూరి భిక్షపతి, తిరు కోవెల భిక్షపతి, తిరుపతి, వెంకటరామ నర్సయ్య, తాళ్లూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ వ్రతంలో దాదాపు వంద కుటుంబాలు పాల్గొన్నట్లు వెల్లడించారు. అలాగే, నర్సంపేట మండలం రామవరం, కాజీపేట డీజిల్‌కాలనీ, ఐనవోలు మండలం నందనం, ములుగు జిల్లా జవహర్‌నగర్, తాడ్వాయి మండలం నార్లాపూర్, మహబూబాబాద్ జిల్లా అనంతారం, కేసముద్రం మండలం, భూపాలపల్లి జిల్లా కాటారం మండలం మద్దులపల్లిలో వ్రతాలు జరిగినట్లు వివరించారు.

VAAGDEVI PHARMACY COLLEGE
Accredited by NAAC with 'A' Grade (Autonomous)
Private Un-Aided Non-Minority, Approved by PCI, New Delhi & Affliated to JNTUH, Hyderabad
Contact: 8886536969, 7799096969, www.vaagdevipharmacycollege.com
VAAGDEVI INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
Private Un-Aided Non-Minority, Approved by PCI, New Delhi & Affliated to KU Warangal.
Contact: 8309602244, 9989836567, www.vaagdeviips.org
NOTIFICATION FOR EAPCET(B) SPOT ADMISSIONS-2024-25
Few seats are available in **B.Pharmacy & Pharm-D** Courses. Interested eligible candidates who have not taken admission in any other institution can attend for spot Admission on **16.11.2024 at 09:00am.** Along with all Original Certificates and tution fee. Admissions will be made as per the guidlines issued by the Convener TGEAPCET(B)-2024.
Note: The Candidates admitted under Spot Admissions are not eligible for any fee reimbursement/ Scholarship.
Date: 13.11.2024 Sd/-Principal
Khammam Road, Bollikunta, Warangal-506005. Telangana State

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు నందిని

వర్ధన్నపేట, నవంబర్ 13: ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు మెదక్ జిల్లా చేగుంటలో జరగనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ల్యాబర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన మంద నందిని ఎంపికైనట్లు హెచ్ఎం బాలకిషన్, పీఈటీ జలగం రఘువీర్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం నందినిని అభినందించారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

- కళాశాల, పాఠశాలల విద్యార్థులకు వివిధ రకాల పోటీలు
- జిల్లా గ్రంథాలయ సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి కే శషిజాదేవి

పోచమ్మమైదాన్, నవంబర్ 13: వరంగల్ నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గురువారం నుంచి ఈ నెల 20వ తేదీ వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి కే శషిజాదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలు, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం, ఆటలు, రంగోళి, పాటల పోటీలు నిర్వహించన్నుట్లు పేర్కొన్నారు. ఈ నెల 14న ఉదయం 11 గంటలకు పర్యావరణ-పరిరక్షణ అంశంపై చిత్రలేఖనం పోటీలను 6 నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు, 15న ఉదయం 10.30 గంటలకు పుస్తక ప్రదర్శన, 11 గంటలకు దేశభక్తి, జానపద గేయాలు, పాటల పోటీలు, 16న ఉదయం 10.30 గంటలకు వక్తృత్వ పోటీ పచ్చదనం-పరిశుభ్రత అంశంపై ఉన్నత పాఠశాలల విద్యార్థులకు, మధ్యాహ్నం 12 గంటలకు నేటి సమాజంలో గ్రంథాలయాల పాత్ర అంశంపై కళాశాలల విద్యార్థులకు, 17న ఉదయం 11 గంటలకు గ్రంథాలయాలు-వాటి ఉపయోగాలు అంశంపై ఉన్నత పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, మధ్యాహ్నం 12 గంటలకు సెల్ ఫోన్స్ ప్రయోజనాలు-అప్రయోజనాలు అంశంపై కళాశాలల విద్యార్థులకు, 18న ఉదయం 10.30 గంటలకు 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు క్విజ్ పోటీలు, మధ్యాహ్నం 1.30 గంటలకు కవులకు కవి సమ్మేళనం, 19న ఉదయం 10.30 గంటలకు రంగోళి పోటీలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థినులకు, మధ్యాహ్నం 12 గంటలకు మ్యూజికల్ చైర్ పోటీలు ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించనున్నట్లు ఆమె వివరించారు. ఇందులో ఒక్కో పోటీకి నలుగురికి తక్కువ కాకుండా విద్యార్థులను ఎంపిక చేసి, కళాశాల/పాఠశాలల ధ్రువీకరణ పత్రంతో పంపాలని కోరారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీలు తెలుగు, ఇంగ్లిషు భాషల్లో నిర్వహిస్తారని, ఈ పోటీలకు వచ్చే విద్యార్థులు పోటీ సమయానికి గంట ముందు వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. రంగోళి పోటీల్లో పాల్గొనే విద్యార్థినులు తమకు అవసరమైన రంగులు వెంట తెచ్చుకోవాలని పేర్కొన్నారు. విజేతలకు ప్రశంసాపత్రాలతోపాటు 20న మధ్యాహ్నం 12 గంటలకు గ్రంథాలయ ఆవరణలో జరగనున్న ముగింపు సమావేశంలో బహుమతులు ప్రదానం చేస్తారన్నారు. వివరాలకు 9618302485, 9959915184 సెల్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

జిల్లాలో 28 గ్రూప్-3 పరీక్షా కేంద్రాలు

ఖిలావరంగల్, నవంబర్ 13: జిల్లాలో గ్రూప్-3 పరీక్షల కోసం 28 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ సత్య శారద తెలిపారు. ఈ నెల 17, 18వ తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్-3 పరీక్ష నిర్వహణపై బుధవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషనర్ చైర్మన్ ఎం మహేందర్‌రెడ్డి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో సత్య శారద పాల్గొన్నారు. జిల్లాలో 11,232 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నట్లు తెలిపారు. నిబంధనల మేరకు పరీక్ష కేంద్రాల వద్ద అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఏవో శ్రీకాంత్, విశ్వప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ సత్యశారద

కొలువుదీరిన ఏఎంసీ నూతన పాలకవర్గం

వర్ధన్నపేట, నవంబర్ 13: ఇల్లందలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం వర్ధన్నపేట మార్కెట్ కమిటీ నూతన పాలక మండలి ప్రమాణస్వీకారోత్సవం జరిగింది. ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ నరుకుడు వెంకటయ్యను ఎమ్మెల్యే నాగరాజు స్వయంగా చాంబర్‌లోకి తీసుకెళ్లి బాధ్యతలు అప్పగించారు. అలాగే, వైస్ చైర్మన్ సిరికొండ కృష్ణారెడ్డి, డైరెక్టర్లు ఖాజామియా, బండి సంపత్, కాటబోయిన సంపత్, ఎద్దు శ్రీనివాస్, మల్యాల దేవేందర్, ఆల్ల కొమురయ్య, బచ్చు గంగాధర్, ఆంగోత్ నాను, కర్ర మాలతి, మహమూద్, పుల్లూరి దామోదర్, పబ్బతి సంపత్‌కుమార్ బాధ్యతలు తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి స్వర్ణ, బోంపెల్లి దేవేందర్‌రావు, అబ్బిడి రాజిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న చైర్మన్ వెంకటయ్య

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ సరిత

ముగిసిన పదో జోనల్ క్రీడా పోటీలు

రాయపర్తి, నవంబర్ 13: తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో నిర్వహిస్తున్న పదో జోనల్ క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. అండర్ 14, 17, 19 విభాగాల్లో పోటీలు జరిగాయి. ఖోఖో అండర్-19 విభాగంలో రాయపర్తి ప్రథమస్థానం, ధర్మసాగర్ ద్వితీయస్థానం, ఖోఖో అండర్-14 విభాగంలో మడికొండ విజేతగా నిలిచింది. అండర్-19 వాలీబాల్ విభాగంలో పరకాల విజయం సాధించింది. హ్యాండ్‌బాల్ అండ ర్-19 విభాగంలో రాయపర్తి విజయకేతనం ఎగురవేసింది. టీనికైట్ అండర్-19 విభాగంలో మడికొండ విజేతగా నిలిచింది. డిస్క్ త్రో విభాగంలో ఇనుగుర్తికి చెందిన పీ హైమావతి ప్రథమస్థానం, వీ ఐశ్వర్య ద్వితీయస్థానంలో నిలిచింది. షార్ట్ పుట్‌లో పీ హైమావతి ప్రథమ స్థానంలో నిలిచింది. విజేతలకు ప్రిన్సిపాల్ సరిత, మల్టీజోనల్ అధికారి కే అలివేలు, వరంగల్ డీసీవో పీ అపర్ణ బహుమతులు ప్రదానం చేశారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

మైనార్టీ సంక్షేమ అధికారి రమేశ్

వర్ధన్నపేట, నవంబర్ 13: ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి టీ రమేశ్ సూచించారు. మండలకేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను బుధవారం సాయంత్రం ఆయన తనిఖీ చేశారు. నిర్వాహకులు విధిగా మెనూ పాటించాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆయన వెంట సూపరింటెండెంట్ విజయపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వస్కుల రాజు, ఉపాధ్యాయులు ఉన్నారు.

వంటలను పరిశీలిస్తున్న జిల్లా సంక్షేమ అధికారి రమేశ్

కాళోజీ నారాయణరావుకు నివాళి

నల్లబెల్లి/కరీమాబాద్, నవంబర్ 13: మండలంలో బుధవారం కాళోజీ నారాయణరావు వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల సాంబారావు, నర్సంపేట డివిజన్ ఉపాధ్యక్షుడు గూబ రాజు కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు కోటి లింగాచారి పాల్గొన్నారు. వరంగల్ అండర్ రైల్వేగేట్ ప్రాంతంలో జయశంకర్, మేకల సూరన్న, కలకోట్ల క్రాంతి, యాడల జగపతి, తరగల శ్రీధర్, మైదం శేఖర్, పటాన్ జానీ, వస్కుల ప్రసాద్ కాళోజీ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

పత్తి యార్డును సందర్శించిన జేడీఎం

కాశీబుగ్గ, నవంబర్ 13: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని పత్తి యార్డును బుధవారం జేడీఎం ఉప్పుల శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా పత్తి నాణ్యత, తేమశాతాన్ని పరిశీలించి రైతులతోపాటు వ్యాపారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అలాగే, వేబ్రిడ్జి తూకంతోపాటు దడువాయిలు నిర్వహించే కాంటాల పనితీరును తనిఖీ చేశారు. రైతులను ఎవరైనా మోసం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం కార్యదర్శి పోలెపాక నిర్మలతోపాటు గ్రేడ్-2 కార్యదర్శులు శ్రీరామోజు రాము, ధన్నపునేని అంజిత్‌రావుతో సమీక్షించారు. మార్కెట్‌కు వచ్చే రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించినట్లు తెలిసింది.

తనిఖీ చేస్తున్న జేడీఎం శ్రీనివాస్

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన
దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను ''ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రికోర్స్ పద్ధతి లేని విధంగా'' తేదీ: **25 నవంబర్, 2024న మ॥ 12.30 గం. నుండి మ॥ 3.30 గం. మధ్య** (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది. **రుణగ్రహీతలు మరియు బకాయి మొత్తం వివరాలు:**

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నెం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	జనగాం WAR TG	xxxxxxxxxxxxx2136	స్వర్గం రాజ్‌కుమార్	158087	22-జూన్-24	30	27
2	భూపాలపల్లి C0890 TG	xxxxxxxxxxxxx4276	కోలా వినయ్	142023.3	24-సెప్టెంబర్-24	27.2	25.3
3	పరకాల TG	xxxxxxxxxxxxx8878	బొల్లారపు రమేష్	138023	24-సెప్టెంబర్-24	29	28.35

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అధారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో **మ॥ 12.30 గం. నుండి మ॥ 3.30 గం.** మధ్య నిర్వహించబడును. సవివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.
అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్.


కరుణాకర్‌రెడ్డికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

మృతుడి కుటుంబానికి పరామర్శ

రాయపర్తి, నవంబర్ 13: మండలంలోని కొండూరుకు చెందిన మాజీ సర్పంచ్ కర్ర సరితా రవీందర్‌రెడ్డి కుమారుడు కరుణాకర్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. బుధవారం జరిగిన దశదినకర్మకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి, కార్యకర్తలు ఉన్నారు.

శుభలేఖలు పంచేందుకు వెళ్తూ.. రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

ఖానాపురం, నవంబర్ 13: రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన మండలకేంద్రంలో బుధవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మండలకేంద్రానికి చెందిన పర్ష సతీశ్ కుమార్తె వివాహం ఈ నెల 17న జరగనుంది. శుభలేఖలు పంచేందుకు బైక్‌పై బయల్దేరాడు. ఈ క్రమంలో మసీదు వద్ద రోడ్డు దాటుతుండగా వరంగల్ నుంచి మహబూబాబాద్ వైపు వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో సతీశ్ కాలు విరగడంతోపాటు తల వెనుక భాగంలో బలమైన గాయాలయ్యాయి. అతడిని స్థానికులు హనుమకొండకు తరలించారు. పోలీసులు కారును స్టేషన్‌కు తరలించారు.

తాటిచెట్ల పైనుంచి పడి ఇద్దరు గీత కార్మికులకు గాయాలు

వర్ధన్నపేట: తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో మోకు జారి కింద పడడంతో గీత కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామానికి చెందిన నాలం కొమురయ్య(58) బుధవారం ఉదయం తాటి వనంలోకి వెళ్లి కల్లు తీసేందుకు చెట్టు ఎక్కుతున్నాడు. ఈ క్రమంలో మోకు జారడంతో కింద పడిపోయాడు. అపస్మారకస్థితిలోకి వెళ్లిన కొమురయ్యను తోటి గీత కార్మికులు వరంగల్‌కు తరలించారు. అలాగే, గేటర్ వరంగల్ 17వ డివిజన్ బొల్లికుంటకు చెందిన పెరుమాండ్ల రాజు మంగళవారం సాయంత్రం తాటిచెట్టు పైనుంచి కింద పడిపోవడంతో రెండు కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని అంబులెన్స్‌లో ఎంజీఎం దవాఖానకు తరలించారు.

ఖానాపురంలో మాట్లాడుతున్న బాధిత రైతులు

పంట నష్టపరిహారం అందించాలి

ఖానాపురం, నవంబర్ 13: నకిలీ విత్తనాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతులు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, గట్ల సుదర్శన్ అధికారులను కోరారు. బాధిత రైతులు బుధవారం ఎస్స